విదేశాల్లో విద్య, ఉద్యోగం అంటే ఘనంగా చెప్పుకునే పరిస్థితులు మారిపోతున్నాయి. సరిహద్దులు దాటి లక్షలు ఖర్చు చేసి వివిధ దేశాల్లో కోర్సులు పూర్తిచేశాక ఉద్యోగం వస్తుందో లేదో తెలియని స్థితి. ఒకవేళ వచ్చినా.. ఎంతకాలం ఉంటుందో, వీసా గడువు పొడిగిస్తారో లేదో, పీఆర్ దొరుకుతుందో లేదో .. ఇలా అనేక భయాలు, సందేహాలు. విదేశీ కొలువుల కలలు చెదిరిపోతున్న వర్తమాన సందర్భంలో విద్యార్థులు ఏం గమనించాలి? ఏ మెలకువలు పాటించాలి?



చిక్కులు దాటేలా.. చేద్దాం ఇలా!

గట్టు మధ్యతరగతి కుటుంబాల నుంచి ఉన్నత వర్గాల వారి వరకూ విదేశీ కల లేని విద్యార్థి ఉండరంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా ఇంజినీరింగ్‌కు ఆదరణ, అవకాశాలు పెరిగి, కంప్యూటర్ కోర్సులు మార్కెట్‌కు ఆక్రమించిన ఈ తరుణంలో అధికశాతం మంది విద్యార్థులు వీటిని ఎంచుకుంటూ ఉండడంతో పోటీ విపరీతంగా పెరిగింది. అక్కడ సీటే పూర్తి చేసి ఉద్యోగం సంపాదిస్తే ఖర్చులు పోగా లక్షల్లో డబ్బు మిగిలే అవకాశం ఉండడంతో ఎంతో మంది ఆ దిశగా అడుగులు వేయాలి అనుకుంటున్నారు. ఇంతకాలం ఇదే జరిగింది.. కానీ ఇప్పుడా పరిస్థితి మారిపోతోంది. భారతీయ విద్యార్థులు అధికంగా ఎంచుకునే కంప్యూటర్ కోర్సులతో ఉద్యోగాలు దొరకని పరిస్థితి నెలకొంది. అమెరికా, కెనడా వంటి దేశాల్లో వలే ఉద్యోగాలకు కోత పడుతోంది. ఉన్న కొద్దిపాటి ఉద్యోగాలు భారతీయులకు ఇస్తుంటే.. అక్కడి స్థానికుల నుంచి విమర్శలు వస్తుండటంతో కంపెనీలు వారికే ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో మన వారికి దొరికే అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆఖరికి ఉద్యోగాలు రాకపోగా.. వీసాల కోసం కన్సల్టెన్సీల ద్వారా ఉద్యోగాలు చేస్తున్నట్లు చూపించాల్సిన దుస్థితి నెలకొంది.

ఈమధ్య సామాజిక మాధ్యమాల్లో కొన్ని సందేశాలు చక్కర్లు కొడుతున్నాయి. అమెరికాలో బతికే సన్నద్ధయుగం ముగిసిందని, అక్కడ చదువు - ఉద్యోగం కావాలనుకునే విద్యార్థులు బాగా ఆలోచించుకున్నాకే నిర్ణయం తీసుకోవాలంటే వీటి సారాంశం. కాలేజీ ఫీజు భారం పెరగడం, దొరికే ఉద్యోగాలేమో తక్కువ జీతాంచి కావడం, లాటరీలో హెచ్1బీ దొరకడం కష్టం అవుతూ ఉండడం.. ఇలా అభ్యర్థులు ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రీన్ కార్డు పొందే అవకాశం రావడమే లేదని వాపోతున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థిక మందగమనం అయితే.. వివిధ దేశాల విధానపరమైన నిర్ణయాలను అనుబంధ కారణాలుగా చెప్పవచ్చు.

- **అమెరికా:** ఇక్కడ ఉండే అవకాశాలను పెంచుకునేందుకు.. అభ్యర్థులు గతంలో వీసా కోసం వివిధ మార్గాల ద్వారా ఒకటే కంటే ఎక్కువ దరఖాస్తులు చేసేవారు. దాని ద్వారా లాటరీలో వీసా వచ్చేందుకు ఎక్కువ చాన్స్ ఉండేది. కానీ ఇప్పుడు ఒక అభ్యర్థి ఒక దరఖాస్తు మాత్రమే దాఖలు చేసేలా పాసిబిల్టీ, ఇతర గుర్తింపు కార్డుల ద్వారా నిబంధనలు కఠినతరం చేశారు. 2025 సంవత్సరానికి జారీ చేసే వీసాల వద్ద నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి.

హెచ్1బీ వీసా ఫీజును సైతం అమెరికా భారీగా పెంచింది. 460 డాలర్లుగా ఉన్న వీజాను 780 డాలర్లకు, ఎల్1 వీసా ఫీజు 460 డాలర్ల నుంచి 1385 డాలర్లకు పెంచింది. పైగా ఈ ఏడాది అమెరికాలో జరగనున్న ఎన్నికలు అక్కడికి వెళ్లదలచిన మన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపనున్నాయి. పోటీ పడుతున్న పార్టీల మ్యానిఫెస్టోలో 'విదేశీ విద్యార్థులు - స్థానికులకు అవకాశాలు' అన్న అంశం ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఏర్పడే ప్రభుత్వాలు మన విద్యార్థుల రాక పట్ల మరింత కఠినవైఖరి అవలంబిస్తే, వారికి ఉద్యోగావకాశాలు ఇంకా సన్నగిల్లే ప్రమాదం ఉంది.

- **కెనడా:** ఈ దేశంలో కూడా పరిస్థితులు ఇంచుమించు ఇలాగే ఉన్నాయి. తీవ్రవాద అంశం భారత్-కెనడా సంబంధాలపై భారీగా ప్రభావం చూపుతోంది. సాధారణంగా ఇక్కడ ఎంఎస్ పూర్తయ్యాక మూడేళ్ల వర్క్ పర్మిట్ ఇస్తారు, ఆ సమయంలో ఉద్యోగం చేసుకోవచ్చు. ఒక ఏడాది పనిచేశాక పీఆర్‌కు దరఖాస్తు చేసే వీలుంటుంది. ఇక్కడ పీఆర్‌కు పాయింట్లు ఆధారంగా ఇస్తారు. గతంలో ఈ దేశంలో పర్మినెంట్ రెసిడెన్సీ కాస్త తేలిగా వచ్చేది. దీంతో క్రమంగా అక్కడికి వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఇలా వారి తాకిడి అధికం కావడంతో ఆ దేశం నిబంధనలను కఠినతరం చేసింది. ప్రస్తుతం మూడేళ్ల వర్క్ పర్మిట్ పూర్తయిన పీఆర్ రాని వారు ఎందరో ఉన్నారు, పర్మిట్ పెంచుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అచ్చి అర్హతలు ఉన్నా పీఆర్ కూపన్ పొందుట్లు తగ్గకపోవడంతో విద్యార్థులకు అందోళన తప్పడం లేదు. నిజానికి ఇక్కడ పీఆర్ ఉన్నవారు సైతం అనేకమంది దేశాన్ని విడిచి వెళ్లిపోతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. నివసించేందుకు ఆర్థికంగానూ సామాజికంగానూ భద్రంగా భావించకపోవడం వల్లే ఈ పలాయనం అని ఒక అభిప్రాయం.

- **యు.కె.:** లండన్‌లో మాస్టర్స్ తర్వాత రెండేళ్ల వర్క్ పర్మిట్ ఇస్తారు. ఆ సమయం తర్వాత అక్కడ ఉండాలంటే అక్కడి ఎంప్లాయర్ స్పాన్సర్‌షిప్ అవసరం. అలా స్పాన్సర్‌షిప్ దొరక్కపోతే యువత మళ్లీ టైర్-2 వీసా తీసుకుంటున్నారు. దీనికి వారు సొంతంగా 20 లక్షల వరకూ వెచ్చించాల్సి వస్తోంది. ప్రస్తుతం ఇలా ఎక్కువ మంది వెళ్తుండటంతో లండన్‌లో పార్కింగ్, ఫుట్‌పాత్ ఉద్యోగాలు దొరకడం లేదు. అద్దెకు ఇళ్ల దొరకడం కూడా కష్టమైపోతోంది. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటడంతోపాటు జీవన వ్యయం అధికమవుతోంది. నాలుగేళ్ల క్రితం యూకే వెళ్లిన చాలా మంది ఇప్పుడు వీసా ఇబ్బందులతో వెనక్కి రావాల్సి వస్తోంది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఎందరో ఉన్నారు.

- **ఆస్ట్రేలియా:** ఇక్కడ కూడా పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇన్వెస్టర్ వర్కింగ్ గోల్డెన్ వీసాలను ఆ దేశం రద్దు చేసింది. ఏటా దురిగ్రహించగల అవకాశాన్నయన్న ఉద్దేశంతో, వాటి స్థానంలో వృత్తి నిపుణులకు ఇచ్చే వీసాల సంఖ్య పెంచింది. అయితే ఇలా ఇచ్చే వీసాలతో భారతీయులకు పోటీ పెరగనుంది. మామూలుగానే ఇతర దేశాలతో పోలిస్తే ఆస్ట్రేలియా వీసా ప్రక్రియ కొంత కష్టంగా ఉంటుంది. ప్రస్తుత మార్పులతో అది మరికొంత కష్టంగా పరిణమించనుంది.

ఈ సూచనలు పాటించాలి

ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యార్థులు స్థిరంగా ఉంటూ కెరియర్‌ను నిర్మించుకోవాలంటే కొన్ని సూచనలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటో పరిశీలిస్తే..

1. విద్యార్థికి తాను ఎదుర్కోబోయే పరిస్థితులపై అవగాహన ఉండాలి, పూర్తిగా అన్నివిధాలా సన్నద్ధమై వెళ్లాలి. దేశాలు సాధారణంగా వాటి ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాయి. ఆ నిర్ణయాలు ఎలా ఉన్నా.. అక్కడ నిలదొక్కుకునే లాంటి నైపుణ్యాలతో బయల్దేరాలి. ఒకే దేశానికి విద్యార్థులు అనేకవేట్ల నుంచి తండోపతండాలుగా వస్తున్నప్పుడు పోటీ, రద్దీ ఎలా ఉంటుందో ఊహించి తగిన విధంగా సిద్ధం కావాలి.
2. వీసాలు, ఉద్యోగాలు తగ్గిన మాట వాస్తవమే అయినా.. పూర్తిగా లేకుండా ఏమీ లేవు. కానీ ఉన్న కొద్దిపాటి అవకాశాలు అత్యున్నత నైపుణ్యాలు కలిగిన వారినే వరిస్తున్నాయి. అలాంటి స్థితిమైన నైపుణ్యాలు కలిగి ఉండేలా సాధన చేయాలి. అలా చేసిన వారే స్థిరపడగలరు.
3. కొందరు డిపెండెంట్ వీసాలతో వెళ్లి కూడా అక్కడి ప్రభుత్వ శాఖల్లో సైతం ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. మరికొందరు అన్ని మొదటి నుంచి పద్ధతిగా ఉన్నా నిలదొక్కుకోలేకపోతున్నారు. తేడా నైపుణ్యాల్లోనే!
4. వీసా రావడంలో పైచాన్సియల్ డాక్యుమెంటేషన్, ఇంటర్వ్యూ సమయంలో సమయస్ఫూర్తి కీలకపాత్ర పోషిస్తాయి. వాటిపై దృష్టిపెట్టాలి.
5. అవకాశాలు తగ్గిన మాట వాస్తవం, అదే సమయంలో పోటీ కూడా పెరిగింది.. ఏ కారణంతోనైనా అనుకున్నది అనుకున్నట్టుగా జరగకపోతే ప్లాన్-బి తప్పనిసరిగా ఉండాలి, అప్పుడే ఒత్తిడి లేకుండా ఈ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవచ్చు.

దరఖాస్తు ఫీజు: గ్రూప్-ఎ పోస్టులకు రూ.1180. ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.590. గ్రూప్ బీ, సీ పోస్టులకు: రూ.590. ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు రూ.295.

- 6 నెలల కంటే తక్కువ ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోరు.
- గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 5 ఏళ్ల సడలింపు ఉంటుంది.
- ఎంపికైన అభ్యర్థులను ముందుగా 5 ఏళ్ల కాలానికి ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఆ తర్వాత ఉద్యోగి పనితీరు, సంస్థ అవసరాల దృష్ట్యా మరో 5 ఏళ్ల కాలానికి కాంట్రాక్టును పొడిగించే అవకాశం ఉంటుంది.
- సంతృప్తికరమైన పనితీరును కనబరిచిన వారిని శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగంలోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

రాత పరీక్ష: ఆఫ్‌లైన్ విధానంలో పుణె ఐఐఐటీ క్యాంపస్‌లో నిర్వహిస్తారు. ఆబ్జెక్టివ్ మల్టిపుల్ చాయిస్ విధానంలో 100 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకూ 1 మార్కు. కేటాయిస్తారు.

- జనరల్ ఇంగ్లిష్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, వెర్బల్ అండ్ నాన్ వెర్బల్ రీజనింగ్ - 20 ప్రశ్నలు.
- జనరల్ స్టడీస్ అండ్ కరెంట్ అఫైర్స్ - 10 ప్రశ్నలు.
- ఎంఎస్-వర్డ్, ఎక్సెల్, పవర్‌పాయింట్, ఇంటర్నెట్, ఈమెయిల్స్‌పై సంబంధించి - 20 ప్రశ్నలు.
- సిస్టమ్ మెయింటెనెన్స్ అండ్ ట్రబుల్ షూటింగ్, ఓఎస్ ఇన్స్టలేషన్స్, డ్రైవర్ ఇన్స్టలేషన్స్, మెయింటెనెన్స్ ఆఫ్ సర్వర్స్, నెట్‌వర్కింగ్, వైఫై సెట్టింగ్స్, వైర్డ్ అండ్ వైర్‌లెస్ లాన్ పరిజ్ఞానం ఉండాలి. పైథాన్, జావా, సీ++, రొటీంగ్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యం.

5. జూనియర్ టెక్నీషియన్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్)-01: ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమా/ డిగ్రీ పాసవ్వాలి. లేదా ఐటీఐ పాస్తై, 2 ఏళ్ల అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- సర్క్యూట్స్ లా, ఏసీ పండమెంటల్స్, ఎలక్ట్రికల్ కంట్రోల్ సర్క్యూట్స్, సెన్సర్స్, కమ్యూనికేషన్ - నెట్‌వర్క్స్, ఎలక్ట్రికల్ డివైజెస్ సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్.. మొదలైన వాటిలో ప్రాథమిక పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్య మిస్తారు.

6. జూనియర్ అసిస్టెంట్-05: డిగ్రీతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- కంప్యూటర్ అప్లికేషన్స్/ సైన్స్ డిగ్రీ/ డిప్లొమాతోపాటు వేలర్, ఆకౌంట్స్ పరిజ్ఞానం.
- ఆఫీస్ మేనేజ్‌మెంట్ అండ్ సెక్రటేరియల్ ప్రాక్టీస్ డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు.

7. జూనియర్ టెక్నీషియన్ (లైబ్రరీ)-01: డిగ్రీతోపాటు లైబ్రరీసైన్స్ డిప్లొమా పాసవ్వాలి. లేదా లైబ్రరీ సైన్స్ డిగ్రీ పాసవ్వాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- లైబ్రరీ మేనేజ్‌మెంట్‌లో ప్రస్తుత పోకడలు, పరిజ్ఞానం తెలిసినవారికి ప్రాధాన్యం.

పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) 15 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

పుణె ట్రిపుల్ ఐటీలో అవకాశాలు

గ్రూప్-ఎ పోస్టులైన అసిస్టెంట్ రిజిస్ట్రార్, జూనియర్ సూపరింటెండెంట్ పోస్టులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మిగతా పోస్టులకు రాత పరీక్ష ఒక్కటే ఉంటుంది.

1. అసిస్టెంట్ రిజిస్ట్రార్-02: పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ 55 శాతం మార్కులతో పాసవ్వాలి. సంబంధిత రంగంలో 8 ఏళ్ల అనుభవం ఉండాలి. అడ్మినిస్ట్రేటివ్/ లీగల్/ ఫైనాన్స్/ స్టోర్స్ అండ్ పర్చేజ్/ ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యవహారాల నిర్వహణలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు. గరిష్ఠ వయసు 45 సంవత్సరాలు.

2. జూనియర్ సూపరింటెండెంట్-04: డిగ్రీ ప్రథమ శ్రేణిలో పాసవ్వాలి. సంబంధిత రంగంలో 6 ఏళ్ల అనుభవం ఉండాలి. మేనేజ్‌మెంట్/ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్/ అడ్మినిస్ట్రేషన్/ లీగల్/ స్టోర్స్ పర్చేజ్/ ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యవహారాల్లో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం. 32 సంవత్సరాలు మించకూడదు.

3. ఫిజికల్ ట్రైనింగ్ కమ్ యోగా ఇన్‌స్ట్రక్టర్-01: ఫిజికల్ ఎడ్యుకేషన్ డిగ్రీ (బీపీఈఎడ్) పాసవడంతోపాటుగా 3 ఏళ్ల అనుభవం ఉండాలి. యోగా సర్టిఫికెట్, కమ్యూనికేషన్ స్కిల్స్, నిర్వహణా సామర్థ్యం ఉన్నవారికి ప్రాధాన్యం. వయసు 32 సంవత్సరాలు మించకూడదు.

4. జూనియర్ టెక్నీషియన్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్)-01: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిప్లొమాలో డిప్లొమా/ డిగ్రీ పాసవ్వాలి. లేదా ఐటీఐ పాసవడంతోపాటు 2 ఏళ్ల అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- సిస్టమ్ మెయింటెనెన్స్ అండ్ ట్రబుల్ షూటింగ్, ఓఎస్ ఇన్స్టలేషన్స్, డ్రైవర్ ఇన్స్టలేషన్స్, మెయింటెనెన్స్ ఆఫ్ సర్వర్స్, నెట్‌వర్కింగ్, వైఫై సెట్టింగ్స్, వైర్డ్ అండ్ వైర్‌లెస్ లాన్ పరిజ్ఞానం ఉండాలి. పైథాన్, జావా, సీ++, రొటీంగ్‌లో ప్రాథమిక పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యం.

5. జూనియర్ టెక్నీషియన్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్)-01: ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమా/ డిగ్రీ పాసవ్వాలి. లేదా ఐటీఐ పాస్తై, 2 ఏళ్ల అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- సర్క్యూట్స్ లా, ఏసీ పండమెంటల్స్, ఎలక్ట్రికల్ కంట్రోల్ సర్క్యూట్స్, సెన్సర్స్, కమ్యూనికేషన్ - నెట్‌వర్క్స్, ఎలక్ట్రికల్ డివైజెస్ సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్.. మొదలైన వాటిలో ప్రాథమిక పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్య మిస్తారు.

6. జూనియర్ అసిస్టెంట్-05: డిగ్రీతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- కంప్యూటర్ అప్లికేషన్స్/ సైన్స్ డిగ్రీ/ డిప్లొమాతోపాటు వేలర్, ఆకౌంట్స్ పరిజ్ఞానం.
- ఆఫీస్ మేనేజ్‌మెంట్ అండ్ సెక్రటేరియల్ ప్రాక్టీస్ డిప్లొమా ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు.

7. జూనియర్ టెక్నీషియన్ (లైబ్రరీ)-01: డిగ్రీతోపాటు లైబ్రరీసైన్స్ డిప్లొమా పాసవ్వాలి. లేదా లైబ్రరీ సైన్స్ డిగ్రీ పాసవ్వాలి. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

- లైబ్రరీ మేనేజ్‌మెంట్‌లో ప్రస్తుత పోకడలు, పరిజ్ఞానం తెలిసినవారికి ప్రాధాన్యం.

దరఖాస్తు చివరి తేదీ: 18.03.2024
వెబ్‌సైట్: http://www.iiitp.ac.in/

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

కేంద్ర శాఖల్లో 2,049 సెలక్షన్ పోస్టులు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్‌ఎస్‌సీ-XII/ 2024)కు సంబంధించిన 2049 పోస్టుల భర్తీకి ప్రకటనను విడుదల చేసింది.
కేటగిరీ వారీ ఖాళీలు: ఎస్సీ- 255, ఎస్టీ- 124, ఓబీసీ- 456, యూఆర్- 1028, ఈడబ్ల్యూఎస్- 186.
ఖాళీలున్న విభాగాలు: పాలసీస్ సర్వే ఆఫ్ ఇండియా, సెంట్రల్ పోలెస్నిక్ సైన్స్ లాబొరేటరీ, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్, సెంట్రల్ వాటర్ కమిషన్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ మినిస్ట్రీ, హోం అఫైర్స్ మినిస్ట్రీ, డిఫెన్స్ మినిస్ట్రీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పేషర్స్, సెంట్రల్ ట్రాన్స్‌లేషన్ బ్యూరో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్.. తదితరాలు.
పోస్టులు: లైబ్రరీ అటెండెంట్, మెడికల్ అటెండెంట్, నర్సింగ్ ఆఫీసర్, పార్టస్సిస్ట్, పీఆర్‌ఓ, ఆకౌంటెంట్, అసిస్టెంట్ స్టాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, లాబొరేటరీ అటెండెంట్, పోర్టమాన్, జూనియర్ ఇంజినీర్, యూడీసీ, డ్రైవర్-కమ్ మెకానిక్, టెక్నికల్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, సీనియర్ ట్రాన్స్‌లేటర్, స్టోర్ కీపర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, రిసర్చ్ ఇన్వెస్టిగేటర్, కోర్ట్ క్లర్క్, సీనియర్ జియోగ్రాఫర్ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, పన్నెండో తరగతి, డిప్లొమా, డిగ్రీ.
వయసు: కనిష్ఠంగా 18 ఏళ్లు నిండి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్- టైపింగ్/ డేటా ఎంట్రీ/ కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (సంబంధిత ఖాళీలకు మాత్రమే), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.100. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది.
అన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 18.03.2024.
అన్‌లైన్ ఫీజు చెల్లింపు చివరి తేదీ: 19.03.2024.
దరఖాస్తు సవరణ తేదీలు: 22.03.2024 నుంచి 24.03.2024 వరకు.
కంప్యూటర్ ఆధారిత పరీక్ష తేదీలు: మే 6 నుంచి 8 వరకు.
వెబ్‌సైట్: https://ssc.gov.in/

ఎస్‌బీఐలో 50 క్రెడిట్ అనలిస్ట్‌లు

రిస్కులర్ ప్రాతిపదికన 50 క్రెడిట్ అనలిస్ట్ (మిడిల్ మేనేజ్‌మెంట్ (గ్రేడ్ 3) పోస్టుల భర్తీకి ముంబయిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ, ఎంబీఏ (ఫైనాన్స్)/ సీఏఐఐబీ/ సీఐఐబీఎం/ ఎంఎంఎస్ (ఫైనాన్స్)/ సీఏ/ సీఎఫ్ఎ/ పనీడబ్ల్యూఎతో పాటు పని అనుభవం.
వయసు: 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.63,840-78,230.
దరఖాస్తు ఫీజు: రూ.750.
ఎంపిక: దరఖాస్తుల షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా.
అన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04-03-2024.
వెబ్‌సైట్: https://www.sbi.co.in/

పీఎఫ్‌సీలో కో-ఆర్డినేటర్‌లు

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 27 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- కో-ఆర్డినేటర్ (సీఎస్ఆర్)/లెవెల్ 1. 02
- కో-ఆర్డినేటర్ (ఆర్‌డీఎస్ఎస్)-1/లెవెల్ 3. 01
- కో-ఆర్డినేటర్ (ఆర్‌డీఎస్ఎస్)-2/లెవెల్ 3. 01
- కో-ఆర్డినేటర్ (ఆర్‌డీఎస్ఎస్)-3/లెవెల్ 3. 03
- కో-ఆర్డినేటర్ (ఆర్‌డీఎస్ఎస్)-3/లెవెల్ 2. 19
- కో-ఆర్డినేటర్ (ఆర్‌డీఎస్ఎస్)-2/లెవెల్ 2. 01

అర్హత: సంబంధిత విభాగాల్లో బీఈ/ బీటెక్/ ఎంసీఏతో పాటు పని అనుభవం.
వేతనం: లెవెల్ 1 వారికి రూ.65,000, లెవెల్ 2 వారికి రూ.90,000, లెవెల్ 3 వారికి రూ.1,25,000.
దరఖాస్తు ఫీజు: రూ. 500, ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు మినహాయింపు ఉంటుంది.
అన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07-03-2024
వెబ్‌సైట్: https://pfcindia.com/ensite

ప్రవేశాలు

రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో కోర్సులు

కర్ణాటక రాష్ట్రం శివమొగ్గలోని రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయం, శివమొగ్గ క్యాంపస్ 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
పీజీ డిప్లొమా ప్రోగ్రామ్: ఏడాది వ్యవధి
1. సైబర్ సెక్యూరిటీ అండ్ డిజిటల్ ఫోరెన్సిక్స్
2. పోర్టిక్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్

బ్యాచిలర్ ప్రోగ్రామ్: నాలుగేళ్ల వ్యవధి
1. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (సెక్యూరిటీ మేనేజ్‌మెంట్)
2. బీఏ/ బీఎస్సీ (పోస్ట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్)

మాస్టర్ ప్రోగ్రామ్: రెండేళ్ల వ్యవధి
1. ఎంఏ (పోలిటిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్)
2. ఎంఏ/ ఎమ్మెస్సీ (క్రిమినాలజీ)
3. ఎమ్మెస్సీ (ఫిరికల్ సైకాలజీ)
4. ఎంఏ/ ఎమ్మెస్సీ (పోస్ట్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్)

సర్టిఫికెట్ ప్రోగ్రామ్: 2 వారాల వ్యవధి
1. కౌన్సిల్ సెక్యూరిటీ అండ్ ఎనలిస్టోర్మెంట్
2. రోడ్ ట్రాఫిక్ నేర్పే మేనేజ్‌మెంట్

అర్హత: ప్రోగ్రామ్‌ను బట్టి పన్నెండో తరగతి/ డీయూసీ, బీఎస్సీ, డిగ్రీ.
ప్రవేశ ప్రక్రియ: ప్రవేశ పరీక్ష తదితరాల ఆధారంగా.
వెబ్‌సైట్: https://rru.ac.in/admission/#

యూపీఎస్సీ పరీక్షలకూ, బోర్డ్/ యూనివర్సిటీ పరీక్షలకూ చాలా తేడా ఉంటుంది. బోర్డ్/ యూనివర్సిటీ పరీక్షల్లో ప్రశ్నల్ని నేరుగా ఇస్తే, యూపీఎస్సీలో ఆప్షిక్షన్స్ ఎక్కువగా అడుగుతారు. యూపీఎస్సీ సిలబస్‌లో జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్‌లు కూడా భాగం. కాబట్టి, ఇంజినీరింగ్ పుస్తకాలతో పాటు వార్తా పత్రికలను చదవడం మీ రోజు వారి జీవితంలో భాగం చేసుకోండి. యూపీఎస్సీ పరీక్షల్లో ప్రశ్నలు ఆలోచనాత్మకంగా, విశ్లేషణాత్మకంగా, సృజనాత్మకంగా, సమగ్ర పరిష్కార పద్ధతుల్లో ఉంటాయి. మీరు పరీక్షకు చదివే ప్రతి అంశాన్నీ పట్టి పట్టి చదవడం కాకుండా, అర్థం చేసుకొని, సొంతంగా నోట్సు రాసుకుంటూ చదవాలి. అప్పుడే విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. యూపీఎస్సీ పరీక్షలో రాణించాలన్న బలమైన ఆశయం ఉండి, ప్రణాళికయుతంగా కొన్ని సంవత్సరాల పాటు కృషి చేస్తే, మీ కలను నెరవేర్చుకోవడం అసాధ్యం కాదు.

– ప్రొ. వెల్లంకెండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నా ఎంపిక సరైనదేనా?

**నీరు మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన తరువాత యూపీఎస్సీ పరీక్షకు సన్నద్ధం అవ్వాలని ఉందన్నారు. మీ దృష్టిలో యూపీఎస్సీ పరీక్ష అంటే సివిల్స్, ఇంజినీరింగ్ సర్వీస్ అనేది చెప్పలేదు. మీయూసీ చదివే వుడే భవిష్యత్తు కెరియర్ గురించి ఆలోచించడం, యూపీఎస్సీ పరీక్ష లాంటి అత్యున్నత లక్ష్యాన్ని ఎంచుకోవడం అభినందనీయం! అయితే, మీరు ఇప్పుడు చదువుతున్న పీయూసీపై శ్రద్ధ పెట్టి, వీటిని పరిజ్ఞానా